# ప్రజాశక్తి

గురువారం 22 ఫిబ్రవరి 2024 8 పేజీలు







ప్రకాశం బాపట్ల




సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి, ఎమ్మెల్యే బాలినేని

## సిఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ దినేష్‌కుమార్
- ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే బాలినేని

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒంగోలు పర్యటనలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఒంగోలు నగరంలోని 22 వేల మంది అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీకి ఈ నెల 23న సిఎం రానున్న నేపథ్యంలో, ఎన్.అగ్రహారం వద్ద చేపడుతున్న ఏర్పాట్లను బుధవారం సాయంత్రం పరిశీలించారు. కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలసి పరిశీలించి, అధికారులకు తగిన ఆదేశాలిచ్చారు. తొలుత కలెక్టర్ హెలీప్యాడ్, పైలాన్ నిర్మాణ పనులను, సభా వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, అదనపు ఎస్‌పి శ్రీధర్ రావు, ఒంగోలు ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు, జిల్లా పరిషత్ సిఇఒ బి.జాలిరెడ్డి, డిఆర్‌డిఏ పీడీ టి.వసుంధర, డిటిసి ఆర్.సుశీల, ఆర్అండ్‌బి ఎస్ఈ దేవానందం, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### ఒంగోలులో

# మళ్లీ ఉత్కంఠ పోరే.!

- బాలినేని, జనార్దన్ మధ్య హోరాహోరీ పోటీ
- నిత్యం ఇద్దరి మధ్య అనేక అంశాల్లో వాడివేడి విమర్శలు
- ఎంపీ మాగుంట ఎటువైపు అన్నదే ఇంకా తేలని అంశం



**ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో**

ఒంగోలులో విజయం ఎవరిని వరించినా ఎన్నికలకు ముందు ఇద్దరి మధ్య టైట్ ఫైట్ అనే చర్చ సహజంగా వినిపిస్తుంటుంది. గత ఎన్నికల్లోనూ ఇదే వినిపించినా వైసీపీ ఎలా విజయం సాధించిందో చూశాం. ఇప్పుడు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మధ్య హోరాహోరీ పోరు జరుగుతుందనే విశ్లేషణలు వినిపిస్తు న్నాయి. గెలుపుపై ఎవరి అంచనాల్లో వాళ్లున్నారు. సర్వేలు ఎలా ఉన్నాయో నేతలకు తెలుసు. వెనుకబాటును ఏదో రూపంలో అధిగమిస్తామనే ధీమాతోనే పోటీకి సన్నద్ధం కావడం కూడా సహజం.

ఇప్పుడు ఇద్దరూ ఇదే ధీమాతో పోటీకి సిద్ధమవుతున్నారు. మళ్లీ ఒంగోలులో ఉత్కంఠ పోరు మాత్రం తథ్యమంటున్నారు రాజకీయ పెద్దలు. ఎందుకంటే జిల్లాల విభజన జరిగాక కీలకమైన నేతలున్న నియోజకవర్గంగా ఒంగోలే మిగిలింది. రెండు నియోజకవర్గాల్లో మంత్రులు పోటీ చేస్తున్నారు. వారు అక్కడ కొత్త అభ్యర్థులుగానే బరిలోకి దిగాల్సిన పరిస్థితి. దీంతో ఉద్దండులుగా ఒంగోలు అభ్యర్థులే కనిపిస్తున్నారు. ఆర్థిక, సామాజిక ప్రాధాన్యతల రీత్యా చూసినా ఇక్కడ నేతలపైనే జిల్లా రాజకీయాలు ఆధారపడి ఉన్నాయి. వారి పార్టీలను నడిపించే నేతలుగానూ ఉన్నారు. అందుకే వీరిద్దరి మధ్య పోటీ అంటే చర్చ మిగతా చోట్లకు భిన్నంగానే ఉంటుంది. గెలుపు అంచనాలపైనా కేంద్రీకరణ ఎక్కువగా ఉంటుంది. గెలుపుపై ఎవరి ధీమాలో వారున్నారు. ఎన్నికల్లో పోలింగ్ సజావుగా ఎవరుడ చేసుకోగలిగితే వారిదే విజయమన్నది ఇక్కడ ఎప్పటి నుంచో ఉన్న అనుభవం. మాజీ మంత్రి బాలినేని సీనియర్ రాజకీయ నేత. ఇప్పటికే నాలుగు సార్లు సాధారణ ఎన్నికల్లో గెలుపొందగా.. మరోసారి ఉప ఎన్నికలో గెలిచారు. ఈ గెలుపుల్లో రెండు సార్లు తెలుగుదేశం అభ్యర్థి దామచర్లపై ఉండగా.. ఆయన ఓడిపోయింది కూడా దామచర్లపైనే కావడం గమనార్హం. ఆయన ఆఖరు పోటీగా చెప్పుకుంటున్న ఈ ఎన్నికల్లో ఫలితంపైనే ఇప్పుడు ▶ 2లో



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు

### అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో

## ఉద్యమాలను ఉధృతం చేయాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి**

**ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్**

అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో కార్మిక, కర్షక ఉద్యమాలను ఉధృతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు పిలుపునిచ్చారు. రెడ్‌బుక్ డే సందర్భంగా బుధవారం స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో పూనాటి ఆంజనేయులు మాట్లాడారు. మార్క్స్, ఎంగిల్స్ రూపొందించిన కమ్యూనిస్టు సిద్ధాంతం ఆధారంగా లెనిన్ రష్యాలో 1917లో సోషలిస్ట్ విప్లవం సాధించారన్నారు. అనంతరం చైనా, వియత్నాం, క్యూబా, లావోస్, ఉత్తర కొరియాలలో సోషలిస్ట్ ప్రభుత్వాలు ఏర్పడ్డాయని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా మూడవ వంతు జనాభాలో నేడు సోషలిస్ట్ ప్రభుత్వాలు నడుస్తున్నాయని చెప్పారు. భారతదేశంలో కార్పొరేట్ దోపిడి కారణంగా రైతులు, కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. పాలక ప్రభుత్వాలు కార్పొరేట్ ప్రయోజనాలకు తలొగ్గి సామాన్యుల ప్రయోజనాలను విస్మరిస్తున్నాయని పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు కేంద్ర బిజెపి విధానాలను సమర్ధిస్తూ రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు బిజెపి అనుకూల శక్తులను తిరస్కరించాలని, లౌకిక ప్రజాతంత్ర వామపక్ష శక్తులను బలపరచాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 29 నుంచి పొగాకు కొనుగోళ్లు ▶ 8లో

**2029లో నియోజకవర్గాల పునర్విభజన**

- ప్రజల కోసం అలిగాను కాబట్టే 20 వేల మందికి పట్టాలు ఇవ్వగలుగుతున్నాం..
- మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి

▶ 8లో

**పత్రికా కార్యాలయాలపై దాడులు దుర్మార్గం**

కలెక్టరేట్ వద్ద జర్నలిస్టు సంఘాల ధర్నా

▶ 8లో

# విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి



ఎంఇఒ శివాజీని సత్కరిస్తున్న డాక్టర్ జవహర్,ఉపాధ్యాయులు

**ప్రజాశక్తి-చీమకుర్తి**

విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకు సాగాలని జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ బి.జవహర్, ఎంఇఒ-2 కె.శివాజీ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం, పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల పట్ల ఒత్తిడికి గురి కారాదని తెలిపారు. క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, లయన్స్‌క్లబ్ డైరక్టర్ చలువాది రమేష్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మళ్లీ ఉత్కంఠ పోరే.!

(మొదటిపేజీ తరువాయి)

అందరి దృష్టి ఉంది. కొద్దిరోజులుగా అధిష్టానం తీరుపైనా, నిర్ణయాలపైనా తీవ్ర అసంతృప్తితో ఉన్న విషయం తెలిసిందే. ఎంపీ మాగుంటకు తిరిగి ఒంగోలు సీటు ఇవ్వాలనే డిమాండ్‌ను అధిష్టానం అంగీకరించలేదు. అనేకసార్లు సిఎం జగన్‌తో కలిసినా ఇప్పటికీ స్పష్టత లేదు. దీనిపైనే బాలినేని తీవ్ర నిర్వేదంలోకి వెళ్లారు. ఈ వ్యవహారం సందిగ్ధంగానే ఉంది. ఎన్నికలు సమీపిస్తున్నందున ఒంగోలులో పేదలకు పట్టాల వ్యవహారంపై దృష్టి సారించి నిధులు తెప్పించి ఇప్పుడు వాటిపై కేంద్రీకరించారు. మిగతా ఎజెండాను పక్కనపెట్టారు. సర్వేల్లో ఉన్న పరిస్థితిని పేదలకు పట్టాలు ఇవ్వడం ద్వారా అధిగమిస్తామనే ధీమాలో బాలినేని ఉన్నారు. అందుకే పట్టాల పంపిణీకి సిఎం జగన్ వస్తున్నారు. సిఎం జగన్ కూడా మాగుంట వ్యవహారం మరిచిపోతారనే భావనతో పట్టాల పంపిణీకి వస్తున్నారు. 22 వేల మందికి పట్టాలు పంపిణీ చేస్తున్నందున ఓట్లు వేస్తారనే గట్టి నమ్మకంలో ఇప్పుడు బాలినేని ఉన్నారు. 22 వేల మందిలో సగం మంది వేసినా ఇబ్బంది లేదనే చర్చ బాలినేని వర్గీయుల్లో నడుస్తోంది. సంక్షేమ పథకాలు అన్ని చోట్లా మాదిరిగానే ఇక్కడా కొనసాగుతున్నాయి. పట్టణాల్లో వైసిపికి గడ్డు పరిస్థితులు ఉన్నాయనే సర్వేల సారాంశమే ఇప్పుడు బాలినేనికి సవాలుగా మారింది. దీన్ని ఏ మేరకు అధిగమిస్తారనేదీ చూడాలి. పోలింగ్ రోజున పెట్టే దృష్టి కీలకం కానుందనే చర్చ ఉంది. స్థానిక ఎన్నికల్లో ఏకపక్ష ఫలితాలు వస్తాయనే భ్రమల్లో ఉండటం కూడా కష్టమైన ఊహేనంటున్నారు. ఒంగోలులో గెలుపు కోసం బాలినేని అన్ని అస్త్రాలూ సిద్ధం చేస్తున్నారు. ఇక దామచర్ల జనార్ధన్ విషయానికి వస్తే గత ఎన్నికల్లో చోటుచేసుకున్న స్వయంకృతాపరాధాలు, తప్పిదాలను గుణపాఠంగా తీసుకుని ముందుకుపోతున్నారు. ఏదైతే లోపంగా ఉందో దానిపై దృష్టి సారించి సమీకరించుకున్నారనే చర్చ దామచర్ల వర్గీయుల్లో ఉంది. ఈ సారి దానికి ఇబ్బంది లేదనే చర్చ నడుస్తోంది. మరోవైపు 2014లో జనసేన పార్టీ మద్దతు ఉంది. గత ఎన్నికల్లో లేనందున ఆ పార్టీ అభ్యర్థికి సుమారు 10 వేల ఓట్లకు పైగానే వచ్చాయి. ఇది జనార్ధన్‌కు నష్టం కలిగించింది. ఈ సారి జనసేన మద్దతు ఉండటం దామచర్లకు ఊరట కలిగించే అంశంగా ఉంది. ఈ రెండు పార్టీలతో పాటు బిజెపి కూడా పొత్తుకు దగ్గరైంది. ఈ కూటమికి గతం కన్నా ఓట్లు పెరుగుతాయనడంలో సందేహం లేదు. వైసిపి వైఫల్యాలతో పాటు గతంలో తాను చేసిన అభివృద్ధి పనులు, టిడ్కో ఇళ్లు, ఒంగోలు నుంచి చుట్టుపక్కల గ్రామాలకు వేసిన రోడ్లు, బ్రిడ్జిలను ప్రజలకు మరోసారి వివరిస్తున్నారు. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను కరపత్రాల రూపంలో ఇంటింటికీ ఇస్తున్నారు. సంక్షేమ పథకాలను కీలకంగానే ప్రచారంలో పెట్టారు. బాలినేని రాజకీయంగా నైరాశ్యంలో ఉండటం కూడా తెలుగుదేశం శిబిరంలో గెలుపుపై ధీమా పెరగడానికి కారణంగా కనిపిస్తోంది. ఇక ఇద్దరి మధ్య అనేక అంశాల్లో వాడివేడి విమర్శలు చోటుచేసుకున్నాయి. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతో జిల్లా కేంద్రంలో ఉత్కంఠ వాతావరణం కూడా నెలకొన్న రోజులు చాలానే ఉన్నాయి. నకిలీ స్టాంపులతో జరిగిన భూకుంభకోణాల వ్యవహారం ఇద్దరి మధ్య మాటల యుద్ధానికి దారి తీసిన సంగతి తెలిసిందే.. మళ్లీ కొత్తపట్నం రోడ్డులో బ్రిడ్జి వ్యవహారం కూడా ఇటీవలే ఇద్దరి మధ్య వార్ నడిపింది. ఇళ్ల స్థలాలపై కోర్టుకు వెళ్లిన వారిపైనా బాలినేని తీవ్రంగానే ఫైర్ అయ్యారు. అయితే ఈ వ్యవహారంలో దామచర్ల పాత్ర లేనందున దుమారం పెద్దగా లేదనే చెప్పాలి. ఇక ఎంపీ మాగుంట రాజకీయ ప్రస్థానం ప్రశ్నార్థకంగా మారింది. ఈయనకు వైసిపి నిరాకరిస్తే ఎటువైపు వెళతారన్నదే చూడాలి. ఆయన ప్రభావం ఇద్దరికీ ఏదో రూపంలో ఎంతో కొంత ఉంటుందనడంలోనూ సందేహం లేదు.

## ఎస్ఐ మాధవరావుకు సన్మానం

**ప్రజాశక్తి-కొనకనమిట్ల**

కొనకనమిట్ల ఎస్ఐ బాధ్యతలు చేపట్టిన మాధవరావును వైసిపి వికలాంగుల విభాగం జిల్లా సెక్రెటరీ, కనకనమిట్ల మండల అధ్యక్షుడు నుసుము బాలచంద్రుడు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఎస్ఐని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల విభాగం కన్వీనర్ జి.కరుణయ్య, నాయకుడు కేశవరావులు తదితరులు పాల్గొన్నారు.

# వారధులు..సారధులు..వాలంటీర్లే : మంత్రి

**ప్రజాశక్తి-నాగులుప్పలపాడు**

ప్రభుత్వానికి- ప్రజలకు మధ్య వారధులు, సారధులు వాలంటీర్లేనని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి, వైసిపి సంతనూత లపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేరుగ నాగార్జున తెలిపారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఎంపిపి నలమలపు అంజమ్మ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లకు సేవామిత్ర ,సేవావజ్ర,సేవారత్న పురస్కారాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, వైసిపి మండల అధ్యక్షుడు పి. శ్రీమన్నారాయణ, వైసిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి నలమలపు కష్టారెడ్డి, ఎంపిడిఒ మహలక్ష్మి, జడ్‌పిటిసి యాదల రత్నభారతి, పాల్గొన్నారు.

**యర్రగొండపాలెం :** వాలంటీర్లు నిజమైన సంక్షేమ సేవకులని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా సేవా రత్న, సేవా వజ్ర అవార్డులు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఒ సాయి కుమార్, ఎంపిపిలు దొంతా కిరణ్ గౌడ్, వెంకటయ్య, కోట్ల సుబ్బారెడ్డి, పెద్ద గురవయ్య, గుమ్మా పద్మజ యల్లేష్, జడ్‌పిటిసిలు చేదూరి విజయభాస్కర్, వాగ్యా నాయక్, మాకం జాన్‌పాల్, ఎరువ చలమారెడ్డి, లతబాయి పాల్గొన్నారు.

**గిద్దలూరు :** గిద్దలూరు గడ్డ వైసిపి అడ్డా అని మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి కుందూరు నాగార్జున రెడ్డి తెలిపారు. స్థానిక విట్టా సుబ్బరత్నం కల్యాణ మండపంలో వైసిపి ఆత్మీయ సమావేశం, వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కడప లక్ష్మి, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్లు ఆర్‌డి. రామకష్ణ, ఖాత దీపికా,జెసిఎస్ మండల కన్వీనర్ ఓబులరావు పాల్గొన్నారు.

**ముండ్లమూరు :** వాలంటీరు వ్యవస్థతో ప్రజలు మెరుగైన సేవలు అందుతున్నట్లు జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. వందనం కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లకు సేవ వజ్ర, సేవా రత్న, పురష్కారాల అవార్డులు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, జెడ్‌పిటిసి రత్నరాజు, వైసిపి మండల అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి, మాజీ అధ్యక్షులు సూదిదేవర అంజయ్య, దర్శి ఎఎంసి మాజీ చైర్మన్ కెవి.రెడ్డి, తహశీల్దారు మధుబాబు, నాయకులు శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# హత్యకేసులో నిందితుడు అరెస్టు


## వివరాలు వెల్లడించిన సిఐ

**ప్రజాశక్తి - మార్కాపురం రూరల్**

హత్యకేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు సిఐ ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక రూరల్ పోలీసు స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ వివరాలు వెల్లడించారు. సిఐ కథనం ప్రకారం... మండల పరిధిలోని నికరపల్లి గ్రామానికి చెందిన పశువుల కాపరి మీనీగ వెంకటేశ్వర్లును మంగళవారం రాత్రి హత్యకు గురయ్యాడు. మతుడి తండ్రి వెంకటయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. మతుడు వెంకటేశ్వర్లు భార్య తిరుపతమ్మతో మారంరెడ్డి కాశిరామిరెడ్డి అనే వ్యక్తి వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడు. వివాహేతర సంబంధానికి వెంకటేశ్వర్లు అడ్డుగా ఉన్నాడనే అక్కసుతో వెంకటేశ్వర్లును అంతమందించాలని పథకం వేశాడు. అందులో భాగంగా మతుడి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి నిద్రిస్తున్న వెంకటేశ్వర్లును గొడ్డలితో కొట్టి హత్యచేశాడు. అనంతరం కాశి రామిరెడ్డి పారిపోయాడన్నారు. మార్కాపురం గ్రామీణ ఎస్ఐ ఎం.వెంకటేశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు వెంకటేశ్వర్లును అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన గొడ్డలిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ రిమాండుకు ఆదేశించినట్లు సిఐ తెలిపారు. ఈ సమావేశంలో గ్రామీణ ఎస్ఐ వెంకటేశ్వర నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




వివరాలు వెల్లడిస్తున్న సిఐ వెంకటేశ్వర్లు



విజేతలకు మెమొంటోలు అందజేస్తున్న దృశ్యం

## విజేతలకు మెమెంటోలు అందజేత

**ప్రజాశక్తి- కొమరోలు**

మండల పరిధిలోని అల్లినగరంలోనున్న శ్రీ మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలలో భాగంగా మండల స్థాయిలో టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టుకు అల్లినగరం పాఠశాల విద్యార్థులు, కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సాయి హర్ష ఉన్నత పాఠశాల, సర్వెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ బహుమతిని అల్లినగరం పాఠశాల విద్యార్థిని షేక్ సమీరా బేగం, ద్వితీయ బహుమతిని సాయి హర్ష ఉన్నత పాఠశాల కొమరోలు విద్యార్థి జి.గగన్ దీప్, తతీయ బహుమతిని అల్లినగరం విద్యార్థి షేక్ పొదిలి యాస్మిన్ సాధించారు. వకృత్వ పోటీల విభాగంలో ప్రథమ బహుమతిని అల్లినగరం విద్యార్థిని ఆవులమంద శిరీష, ద్వితీయ బహుమతిని శ్రీ సాయిహర్ష పాఠశాల విద్యార్థి జి.గగన్ దీప్ సాధించారు. ఇంగ్లీష్ సబ్జెక్టులో మంచి ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ తతీయ స్థానాలు పొందిన అల్లినగరం ఉన్నత పాఠశాల విద్యార్థినులు అత్తిపాటి లిఖిత, పోతుగుంటి మాబుజాన్, కొలూరి షాన్‌కు ఆంగ్ల ఉపాధ్యాయుడు వనిపెంట శివరామ్ బహుమతులు అందజేసి అభినందించారు. విజేతలకు అల్లినగరం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు దాసరి గురుస్వామి అధ్యక్షతన చత్రపతి శివాజీ అసోసియేషన్ సభ్యులు దయిండే లక్ష్మీనారాయణ మరియు జాజం బ్రదర్స్ రమేష్, శ్రీనివాసులు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొత్తపల్లి సుజాత, ఉనారాయణ, కోటేశ్వరరావు, శివరాం, ప్రకాశరావు, చంద్రమోహన్, గురువయ్య, వెంకటేశ్వర్లు, రసూల్‌బి తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దారుకు వినతి

**ప్రజాశక్తి-దర్శి**

వేసవిని దృష్టిలో పెట్టుకుని దర్శి పట్టణానికి రక్షిత మంచినీటి సరఫరా చేయాలని తహాశీల్దారు గంగవరపు సుజాతకు ప్రజా సంఘాల నాయకులు బుధవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దళిత సేన కార్యదర్శి ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్ఎపి అధికారులు తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల కొన్ని ప్రాంతాలకు తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదన్నారు. సమ్మర్ స్టోరేజీకి రక్షిత మంచినీరు నింపకపోవడం వల్ల భవిష్యత్తులో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్నట్లు తెలిపారు. తాగునీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చూడాలన్నారు. తహాశీల్దారుకు వినతి ఇచ్చిన వారిలో మోషే, వెంకటేశ్వర్లు, ప్రసాద్, బాలకృష్ణఉన్నారు.

# పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి

**ప్రజాశక్తి-పొన్నలూరు**

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. మండల పరిధిలోని ఉప్పలదిన్నె గ్రామంలో పల్లెపల్లెకు సురేష్ అన్న కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. తొలుత వైసిపి నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాలను మంత్రి సురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మన్నెం పద్మ, మన్నెం చిన్నవెంకటేశ్వర్లు, ఎంపిపి కె.మాధవ, వైసిపి కన్వీనర్ పి.బాలకోటిరెడ్డి, జడ్‌పిటిసి బి.వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి సురేష్

# తల్లిదండ్రులకు పేరు తేవాలి : జంకె

**ప్రజాశక్తి-పొదిలి**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్యనభ్యసించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఎపిఐఐసి రాష్ట్ర చైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షుడు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి తెలిపారు. స్థానిక విశ్వనాథపురంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జంకె మాట్లాడుతూ పేద పిల్లలు చదువుకు దూరం కాకుడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. తొలుత సరస్వతీ దేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎపిఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి, మార్కాపురం నియోజకవర్గ నాయకుడు అన్నా కష్ణ చైతన్యను వైసిపి నగర పంచాయతీ అధ్యక్షురాలు ఎస్‌కె నూర్జహాన్ బేగం, మాజీ వార్డు సభ్యుడు చోటా ఖాసిం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఎస్‌కె కరిముూన్‌బీ, రాష్ట్ర డైరక్టర్ జూపల్లి ఏడుకొండలు, ఎంఇఒలు శ్రీనివాసులు, నాగలక్ష్మి, వైసిపి నాయకుడు గొలమారి చెన్నారెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు గుజ్జుల సంజీవ రెడ్డి, మాజీ ఎంపిపిలు కోవెలకుంట్ల నరసింహారావు, సాయి రాజేశ్వరరావు, నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, కల్లం వెంకట సుబ్బారెడ్డి, ప్రభుత్వ బాలికల పాఠశాల హెచ్ఎం కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎపిఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి

# టిడిపితోనే ఎస్‌సిలకు న్యాయం : ఉగ్ర

**ప్రజాశక్తి-వెలిగండ్ల**

టిడిపితోనే ఎస్‌సిలకు న్యాయం జరుగుతుందని టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. చంద్రన్న మాట మాదిగలకు బాట అనే పోస్టర్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రభుత్వంలో మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయలేదని తెలిపారు. కేవలం ఎస్‌సి ఎమ్మెల్యేలకే మరో చోట సీటు కేటాయించిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఎస్‌సిలందరూ తెలుగుదేశం పార్టీని ఆదరించి గెలుపు కోసం కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్‌సిసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, ఎస్‌సిసెల్ మండల అధ్యక్షుడు గోనా వెంకటయ్య, గోనా బర్నబాసు, అంకయ్య, మనోహర్, సురేష్, కుమ్మరికుంట ఇజ్రాయిల్, కుమ్మరికుంట బాబు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఉగ్ర

## పొగాకు బ్యారెన్ దగ్ధం

**ప్రజాశక్తి-కొనకనమిట్ల**

ప్రమాదవశాత్తు పొగాకు అల్లిక కర్ర జారి మొద్దు గొట్టంపై పడటంతో మంటలు చెలరేగి పొగాకు బ్యారెన్ దగ్ధమైంది. ఈ ఘటన మండల పరిధిలోని రేగడపల్లెలో బుధవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... పాతకోట గురునాథంకు చెందిన బ్యారెన్‌లో పొగాకు క్యూరింగ్ జరుగుతోంది. ఈ క్రమంలో పొగాకు అల్లిక కర్ర జారి మొద్దు గొట్టంపై పడింది. దీంతో మంటలు చెలరేగి బ్యారెన్ దగ్ధమైంది. అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందుకున్న మార్కాపురం అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే పొగాకు బ్యారెన్ పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో సుమారు రూ.3లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు గురునాథం తెలిపారు.

## మద్యం బాటిళ్లు ధ్వంసం

**ప్రజాశక్తి-దర్శి**

2023 ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకూ ఎస్ఇబి అధికారులకు పట్టుకున్న 1,012 మద్యం బాటిళ్లను ఎస్ఇబి సిఐ సుందరరామయ్య ఆధ్వర్యంలో బుధవారం ధ్వంసం చేశారు. నెల్లూరు ఎస్ఇబి డీసీ ఉత్తర్వులు మేరకు ఎస్ఇబి సూపరింటెండెంట్ ఎస్.రవికుమార్ పర్యవేక్షణలో మద్యం బాటిళ్ల ధ్వంసం చేసినట్లు సుందరరామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇబి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

**కొత్తపట్నం :** కొత్తపట్నం హై స్కూల్‌లోని పోలింగ్ కేంద్రాలను తహాశీల్దారు పి.హేమంత్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహాశీల్దారు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లోని సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ తులసి కుమారి, విఆర్ఒ చంద్రశేఖర్, జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ విష్ణు ప్రియ,వెల్ఫేర్ అసిస్టెంట్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు

## గుండెపోటుతో మాజీ సర్పంచి మృతి

**కొండపి:** మండల పరిధిలోని అనకర్లపూడి గ్రామ మాజీ సర్పంచి తన్నీరు సుబ్బారావు (67)గుండె పోటుతో బుధవారం మృతి చెందాడు. సుబ్బారావు మృతికి టిడిపి తెదెపా నాయకులు సంతాపం తెలిపారు. గ్రామ పెద్దలు సుబ్బారావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మాతృభాషా దినోత్సవ వేడుకలు

**యర్రగొండపాలెం :** యర్రగొండపాలెంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతభాషా దినోత్సవ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ప్రదీప్ అధ్యక్షతన ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర బంగా ఉపాధ్యాయులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సుజాత, డాక్టర్ ప్రదీప్, డాక్టర్‌పుష్పరాజు, శ్రీనివాసరావు, డాక్టర్ తిరుపతయ్య, ఝాన్సీ, వెంకటేశ్వర్‌రెడ్డి, విజయ నాయక్, రాజానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ అసిస్టెంట్‌కు నివాళి

**ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్**

మండల పరిధిలోని నల్లమడుగుల సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బిళ్లా చిన్నవెంకటేశ్వర్లు నాయుడు మంగళవారం బేస్తవారిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో చిన్న వెంకటేశ్వర్లు నాయుడు సంతాప సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కార్యాలయం సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. నివాళులర్పించిన ఎంపిడిఒ కష్ణయ్య, ఇఒఆర్‌డి సుందరరామయ్య, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, ఎంపిడిఒ కార్యాలయం. సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రెడ్ బుక్ ప్రాధ్యానత వివరిస్తున్న సిపిఎం కార్యదర్శి గంగయ్య

## రెడ్ బుక్ సారాంశాన్ని తెలుసుకోవాలి

**ప్రజాశక్తి - బాపట్ల**

పెట్టుబడిదారీ విధానంలోని లోపాలను ఎత్తిచూపుతూ సమాజంలో అవినీతి, అక్రమాలను అరికట్టేందుకు యువత కృషి చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య కోరారు. రెడ్ బుక్ డే సందర్భంగా స్థానిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్మిక వర్గ సమస్యలపై పోరాటమే ప్రధాన మని అన్నారు. ప్రతి ఒక్కరూ రెడ్ బక్ పఠనం చేసి మార్క్సిజం, లెనినిజంలోని ప్రధాన అంశాలను అవగాహన చేసుకోవాలని అన్నారు. సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వై భాస్కరరావు, శరత్, శామ్యూల్, ఆర్య, సుభాషిని, ఆర్టీసీ కుమార్, సుభాని పాల్గొన్నారు.



క్రీడాసామగ్రి అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

## క్రీడాసామగ్రి అందజేత

**ప్రజాశక్తి - పర్చూరు**

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో యద్దనపూడి మండలం పోలూరు గ్రామంలోని పర్చూరు శేషాచార్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు చేతుల మీదుగా బాలురులకు, బాలికలకు ఉపయోగించుకునే క్రీడా పరికరాలు అందజేశారు .ఈ సందర్భంగా ప్రస్తుత హెచ్ఎం తేళ్ళరమేష్ చంద్ర మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు, మానసిక వికాసంకు దోహద పడతాయని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి పం బి సదానందరెడ్డి, కోశాధికారి కోమటి ఆంజనేయులు పాల్గొన్నారు.



సిఎం జగన్‌తో పర్చూరు వైసిపి నేతలు

## జగన్‌ను కలిసిన బాలాజీ

**ప్రజాశక్తి - పర్చూరు**

సిఎం వైఎస్ జాగన్మోహన్ రెడ్డిని సిఎం క్యాంపు కార్యాలయంలో పర్చూరు వైసిపి నూతన ఇన్‌ఛార్జి యడం బాలాజీ, ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ రావి రామనాధంబాబు, బాపిరెడ్డి, హరిప్రసాద్, విపిన్ బాబు, నాగేశ్వరరెడ్డి, నీరుకట్టు వాసుబాబు, సురేష్ బాబు మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు.

## రాజకీయ పార్టీల నేతలతో సమావేశం

**ప్రజాశక్తి - రేపల్లె**

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం బుదవారం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024కు సంబంధించి ప్రతి వారం రాజకీయ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అల్పాహారం అందజేత

**ప్రజాశక్తి - చీరాల**

స్థానిక విట్టల్ నగర్లోని చైతన్య మనో వికాస కేంద్రంలోని ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు, మహిళా మండలిలోని వృద్దులకు కుమారి అల్పాహారం బుధవారం అందచేశారు. కార్యక్రమంలో మనోవికాస డైరెక్టర్ వెంకన్నబాబు, కంచర్ల చిట్టిబాబు పాల్గొన్నారు.

# బిసి హాస్టల్ సమస్యలపై ఎస్ఎఫ్ఐ వినతి

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు ఇవ్వవలసిన కాస్మొటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ బీసీ వెల్ఫేర్ హాస్టల్ తనిఖీ చేయడానికి వచ్చిన బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారి రవి ప్రకాష్‌కు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. విద్యా రంగం అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం సంక్షేమ హాస్టల్లో అభివృద్ధిని విస్మరించిందని ఆరోపించారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన కాస్మెటిక్ చార్జీలు, ట్రంక్ పెట్టెలు, నోట్ బుక్స్ ఇవ్వకుండా విస్మరించారని పేర్కొన్నారు. సామాజిక చైతన్య యాత్రలు చేసిన మంత్రులు ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ విద్యార్థుల సంక్షేమం అందించడంలో విషయం ఫలమయ్యారని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై పది నెలలు గడిచిందని, 45రోజుల్లో విద్యా సంవత్సరం ముగిస్తున్నప్పటికీ హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ఇవ్వలేదని పేర్కొన్నారు. హాస్టల్ విద్యార్థులు సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని సోప్స్, నూనెలు కొనుకుంటున్న పరిస్థితి ఏర్పడిందని అన్నారు. హాస్టల్ విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదని అన్నారు. గత డిసెంబర్ నెల నుండి విద్యార్థులకు భోజన వసతి కల్పించడానికి ఇవ్వవలసిన డైట్ చార్జీలు విడుదల చేయలేదని పేర్కొన్నారు. అప్పులు చేసి హాస్టల్ వార్డెన్లు విద్యార్థులకు భోజనాలు పెడుతున్నారని తెలిపారు. ఫలితంగా నాణ్యమైన భోజనం అందడం లేదని తెలిపారు. వెంటనే డైట్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



వాలంటీర్ల సన్మాన సభలో వైసిపి ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి



వాలంటీర్లను సన్మానిస్తున్న రాజ్యసభ ఎంపీ మోపిదేవి

# ఒక్కొక్కరు ఐదు టిడిపి ఓట్లు వేయించాలి

### వాలంటీర్లతో వైసిపి ఇన్‌ఛార్జి హనిమిరెడ్డి

**ప్రజాశక్తి - పంగులూరు**

ప్రతి వాలంటీర్ ఐదు టిడిపి ఓట్లను వైసీపీకి వేయించగలిగితే గెలుపు పెద్ద కష్టం కాదని వైసిపి ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు. స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో "వాలంటీర్లకు వందనం" సభ బుధవారం నిర్వహించారు. వైసిపి గెలవాలంటే బూత్ కమిటీలు చాలా ఎక్కువగా కష్టపడాలని అన్నారు. అద్దంకి ఎమ్మెల్యే మాయల మరాఠీ అని అన్నారు. ఒక్కొక్కరి వద్ద ఒక్కొక్కలా మాట్లాడుతాడని అన్నారు. ఎన్ని రకాల షేడ్స్ కావాలంటే అన్ని రకాల షేడ్స్ రవికుమార్‌లో ఉన్నాయని అన్నారు. మతాలు, కులాలు రెచ్చగొడతాడని ఆరోపించారు. ఎలాగైనా రవికుమార్‌ను ఓడించాలనే ఉద్దేశంతో తన జీవితంలో ఎప్పుడూ కష్టపడనంతగా కష్టపడుతున్నట్లు చెప్పారు. వాలంటీర్లు అందరూ కష్టపడితేనే గెలుపు సులువు అవుతుందని అన్నారు. వాలంటీర్లు ఆషామాషిగా పనిచేద్దామనుకుంటే కుదరదని హెచ్చరించారు. నియోజకవర్గంలో కేడర్ మొత్తం నాశనమైన పరిస్థితుల్లో తనను తీసుకొచ్చారని అన్నారు. అన్నిటినీ సరిచేసుకుంటూ వైసీపీ జెండా ఎగరేయాలని అన్నారు. 50రోజులు కష్టపడితే అధికారం మనదేనని జోస్యం చెప్పారు. బూత్ కమిటీలు ఒక యజ్ఞం చేసినట్లు పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ హనుమంతరావు, ఎంపీడీఒ మ్యాథ్యూబాబు, ఎంపీపీ తేళ్ల నాగమ్మ, సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం పాల్గొన్నారు.

**చీరాల :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు అందిస్తున్న వాలంటీర్ల సేవలు అభినందనీయమని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. స్థానిక బాయిస్ హైస్కూల్‌లోని ఒఎటిలో వాలంటీర్లకు వందనం సభ బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, వైసిపి పట్టణ అధ్యక్షులు గుంటూరు మాధవరావు, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లీ వైష్ణవి, మల్లెల లలిత రాజశేఖర్, పట్టెం డేవిడ్ మనోహర్, శిఖా సురేష్, జిల్లా వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, సల్లూరీ అనిల్, చిలుకోటి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు బత్తుల అనిల్, కంపా అరుణ్, మించాల సాంబశివరావు, కీర్తి వెంకటరావు, సల్లూరి సత్యనందం, షేక్ మహిమూద్, కల్యాణం విజయ్ ప్రకాష్, డొక్క ప్రవీణ్, మల్లీ హరీష్, చిరంజీవి మాస్టర్, షేక్ సుభాని, అమీత్, కట్టా గంగయ్య, మునిసిపల్ కమిషనర్ విజయ్ సారధి, డిఈ ఐసయ్య పాల్గొన్నారు.

**చెరుకుపల్లి :** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్న వాలంటీర్ల సేవలు నిరూపమానమైనవని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. వాలంటీర్లకు వందనం సభలో ఆయన మాట్లాడారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో సభ నిర్వహించారు. సభలో మోపిదేవితోపాటు వైసిపి ఇన్చార్జి డాక్టర్ గణేష్, బుడ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిపి రత్నప్రసాద్, పైనం రంగారెడ్డి, రావూరి సునీత, తూము కోటేశ్వరరావు, కామినేని కోటేశ్వరరావు, చీరాల ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

**కొల్లూరు :** వాలంటీర్లకు వందనం కార్యక్రమం స్థానిక ఎంపీడీఒ కార్యాలయ హాలులో బుధవారం నిర్వహించారు. ఎంపీడీఒ బిఎం లక్ష్మి కుమారి అధ్యక్షత వహించారు. సభలో వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు వాలంటీర్లకు జ్ఞాపికలు, ధ్రువీకరణ పత్రాలు, గుర్తింపు కార్డులు అందజేశారు. మండలంలో 277మంది వాలంటీర్లు ఉండగా క్రాప గ్రామానికి చెందిన తిరుపతమ్మ, శ్రావణీలకు సేవ వజ్ర లభించాయి. కార్యక్రమంలో వైసీపీ ఇన్చార్జ్ సూర్యదేవర రామకృష్ణ, ఎంపీపీ కమ్మిల నాంచారమ్మ, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, వేమూరు ఎఎంసి చైర్మన్ ఉప్పు శిరీష, జడ్పిటిసి చొప్పర సుబ్బారావు, మాజీ ఎంపీపీ పెరికిల పద్మారావు పాల్గొన్నారు.

**మేదరమెట్ల :** జగనన్న చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మరలా ముఖ్యమంత్రిని చేసే విధంగా పనిచేయాలని వైసిపి ఇంచార్జ్ పి హనిమిరెడ్డి వాలంటీర్లను కోరారు. కొరిశపాడు మండల పరిషత్ కార్యాలయంలో వాలంటీర్లకు సేవా వజ్ర, సేవ రత్న, సేవ మిత్ర పురస్కారాలు బుధవారం అందజేశారు. మీ పనితనంతో ప్రజలకు కష్టాలు దూరమయ్యాయని అన్నారు. ప్రజలకు అతి దగ్గరలో మీరు ఉన్నారని అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని మరల వైసిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా మీరు పని చేయాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దారు పి సుశీల, వైసిపి పరిశీలకులు మారం వెంకారెడ్డి, ఈఓఆర్డి పీ ఓబులేష్, జజ్జన ఆనందరావు, జంపు హరిబాబు పాల్గొన్నారు.



వాలంటీర్లను సత్కరిస్తున్న కరణం వెంకటేష్



వాలంటీర్లను సత్కరిస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి అశోక్‌బాబు



ప్రజలనుండి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్‌ష

## ప్రజాసమస్యలు పరిష్కరించాలి

**ప్రజాశక్తి - యద్దనపూడి**

ప్రజల నుంచి వచ్చే అర్జీలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులకు సూచించారు. స్థానిక ముద్దన హనుమయ్య జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ప్రజలు క్షేమంగా ఉండాలంటే అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని చెప్పారు. అనంతవరం, యనమదల గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలని అన్నారు. జగనన్నకు చెబుదాం స్పందనలో 165 దరఖాస్తులు రాగా 160 పరిష్కరించడంపై అధికారులను కలెక్టర్ అభినందించారు. 9అర్జీలు పునరావృతం కావడంపై ఆరా తీశారు. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం, కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం వంటివి చేయరాదని అన్నారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, బాపట్ల ఆర్డీఓ జి రవీందర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రామకృష్ణ, మండల ప్రత్యేక అధికారి కరుణశ్రీ, పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న డాక్టర్ హైమ సుబ్బారావు

## పంచాయతీ భవనానికి రూ.50 వేల విరాళం

**ప్రజాశక్తి - చీరాల**

మండలంలోని రామకృష్ణపురం పంచాయితీ భవన నిర్మాణానికి డాక్టర్ హైమా సుబ్బారావు రూ.50వేల విరాళాన్ని పంచాయతీ కార్యదర్శి ఎం కిరణ్ కుమార్‌కు బుధవారం అందజేశారు. కార్యాలయంపైన నిర్మించే నూతన భవన నిర్మాణానికి తన వంతు సాయం అందజేసినట్లు తెలిపారు. ఆయన వెంట దివి జయరాం, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



ఓటు నమోదు కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

## యువత ఓటు నమోదు చేసుకోవాలి

**ప్రజాశక్తి - బాపట్ల**

నా మొదటి ఓటు చంద్రబాబు కె అనే కార్యక్రమాన్ని టిడిపి వారియర్స్ టీం నిర్వహించడం అభినందనీయమని టిడిపి ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. ఎవరైనా ఇప్పటికీ ఓటు నమోదు చేసుకోకపోతే తక్షణమే ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సలగల రాజశేఖర్ బాబు, తాతా జయప్రకాష్ నారాయణ, మొవ్వ శరత్ చంద్ర, తాత హరిశ్చంద్ర, పల్లం సరోజిని, గ్లోరియానెట్, యర్రాకుల నాగరాజు, దుబ్బాక గోపి, కరిముల్లా, పరిశా గోపి పాల్గొన్నారు.

## మర్రెడ్డికి షేక్ సైదా పరామర్శ

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**



మర్రెడ్డిని పరామర్శిస్తున్న సైదా

నగరంలో హత్యాయత్నానికి గురై రమేష్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న టిడిపి రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిని ఎపీసీసీ ప్రధాన కార్యదర్శి షేక్ సైదా బుధవారం పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు.

# ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్‌కు సర్వర్ కష్టాలు

## - సచివాలయాల వద్ద లబ్ధిదారుల పడిగాపులు

**ప్రజాశక్తి -ఒంగోలు సబర్బన్**

ఒంగోలు నగరంలో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్‌కు సర్వర్ కష్టాలు తప్పడం లేదు. సర్వర్ ఆలస్యంగా వస్తుండటంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగరంలో 22వేల మంది పేదలకు ఈనెల 23న ముఖ్యమంత్రి చేతులు మీదుగా ఇళ్ల పట్టాల పంపిణీకి ప్రభుత్వం ముహుర్తం నిర్ణయించింది. ఆన్‌లైన్‌లో లాటరీ పద్ధతి ద్వారా ప్లాట్ల కేటాయింపు చేసింది. కేటాయించిన ప్లాట్లకు రిజిస్ట్రేషన్ పక్రియ గడిచిన నాలుగు రోజుల కిందట ప్రారంభించింది. సచివాలయల వారీగా రిజిస్ట్రేషన్ కార్యక్రమం ప్రారంభమైంది. ఆన్‌లైన్ సర్వర్ ఆలస్యంగా వస్తుండటంతో ఒక్కో లబ్ధిదారుని రిజిస్ట్రేషన్‌కు 30 నుంచి 40 నిమిషాల వరకు సమయం పడుతోంది. సర్వర్ వేగంగా వస్తే 10 నిమిషాలు పడుతోంది. ఈక్రమంలో రోజుకు ఒక్కో సచివాలయంలో నలభైనుంచి యాభై రిజిస్ట్రేషన్లు మాత్రమే జరుగుతున్నాయి. ప్రాంతాలు ఎక్కువగా ఉన్న సచివాలయాలాలలో ఐదు వందల నుంచి వెయ్యి వరకూ లబ్ధిదారులు ఉన్నారు. వీరంతా రోజు సచివాలయాలకు వస్తున్నారు. ఎవరు ఏరోజు రావాలనే సమాచారం నిర్ధిష్టంగా లేక పోవడంతో ఒక్కో సచివాలయం వద్దకు వందల సంఖ్యలో లబ్ధిదారులు వస్తున్నారు. వారంతా తమ పేరు ఎప్పుడు పిలుస్తారో అర్థంకాక సచివాలయాల వద్దనే పడిగాపులు కాస్తున్నారు. మరోవైపు 23న సిఎం వస్తుండటం, ఆరోజే సిఎం చేతులు మీదుగా అందరికి పట్టాలు ఇస్తారని చెప్పడంతో ఈలోపు తమ పేరు రిజిస్ట్రేషన్ అవుతుందో...?లేదో..? అనే ఆందోళన లబ్ధిదారుల్లో కనిపిస్తుంది. వాస్తవానికి 23న సిఎం వచ్చి కొంతమందికి మాత్రమే లాంఛనంగా పట్టాలు ఇవ్వనున్నారు. తరువాత సచివాలయాల వారీగా సమావేశాలు నిర్వహించి పట్టాలు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఈపాటికే ప్రకటించి ఉన్నారు. అయితే ముఖ్యమంత్రి పర్యటన వరకే రిజిస్ట్రేషన్లు చేస్తారని, తరువాత చేయరనే ప్రచారం ప్రజల్లోకి వెళ్లడంతో లబ్ధిదారులంతా సచివాలయాల వద్ద రిజిస్ట్రేషన్‌ల కోసం పడిగాపులు కాస్తున్నారు.



రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కమిషనర్ , డిప్యూటీ మేయర్

**అందరికి రిజిస్ట్రేషన్ చేస్తాం: మేయర్**

లబ్ధిదారులందరీ రిజిస్ట్రేషన్ నిర్వహిస్తామని నగర మేయర్ గంగాడ సుజాత తెలిపారు. సచివాలయాలలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను 'ప్రజాశక్తి' మేయర్ దృష్టికి తీసుకు వెళ్లగా ఆమె స్పందించారు. ఈనెల 23న సిఎం కార్యక్రమం లోపు లబ్ధిదారులందకి రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేయాలనే లక్ష్యంతో సచివాలయాలలో పని జరుగుతోందని తెలిపారు. అయితే సర్వర్ సక్రమంగా రాకపోవడంతో రిజిస్ట్రేషన్‌లు ఆలస్యంగా అవుతున్న విషయాన్ని తాము కూడా గుర్తించామని తెలిపారు. అందుకే ముఖ్యమంత్రి పర్యటనలోపు ఎంతవరకు సాధ్యమైతే అంతమందికి రిజిస్ట్రేషన్‌లు చేస్తామని, మిగిలిన వారికి సిఎం పర్యటన తరువాత కూడా రిజిస్ట్రేషన్ కొనసాగిస్తామని తెలిపారు. లబ్ధిదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

**రిజిస్ట్రేషన్ పరిశీలన....**

నగరంలోని పలు సచివాలయాల్లో నిర్వహిస్తున్న ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంతరావు, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు బుధవారం పరిశీలించారు. రాజపానగల్ రోడ్డులోని 29,30 డివిజన్ల సచివాలయాలలో కమిషనర్ పరిశీలించారు.రిజిస్ట్రేషన్ విషయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి సచివాలయ సిబ్బందితో చర్చించారు. ఎవరికీ అసౌకర్యం కలగకుండా రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్‌లలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న మంత్రి నాగార్జున

## వివాహ వేడుకల్లో మంత్రి నాగార్జున

**ప్రజాశక్తి -నాగులుప్పలపాడు**

మండల పరిధిలోని పోతవరం గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి దివి రంగవల్లి, పున్నారావు కుమారుడు వివాహ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, వైసిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఇన్‌ఛార్జి మేరుగు నాగార్జున, ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు వైసిపి నాయకులు పి. శ్రీమన్నారాయణ, కోయి హనుమయ్య, గండు వెంకట్రావు పాల్గొన్నారు. అదేవిధంగా టిడిపి సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిఎన్. విజయకుమార్ , మాజీ ఎంపిపి ముప్పవరపు వీరయ్య చౌదరి, టిడిపి నాయకులు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## టిడిపిలో చేరిక

**ప్రజాశక్తి-వెలిగండ్ల**

వెలిగండ్ల మండలం గన్నవరం పంచాయతీ పరిధిలోని గండ్లోపల్లి గ్రామంలో 25 కుటుంబాలు, పిరాళ్లపల్లిలో 18 కుటుంబాల వారు టిడిపిలో చేశారు. వారికి మాజీ ఎమ్మెల్యే, టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో పాపా కోటిరెడ్డి, కరెడ్ల తిరుపతయ్య, పాప పెద్ద కోటిరెడ్డి, పాప నారాయణరెడ్డి, పాపా రోశిరెడ్డి, వేమన బాలకోటిరెడ్డి, చప్పరపు తిరుపతిరెడ్డి, ముత్యాల రమణయ్య, కారుమంచి ఖాసిం, గుడిసె ఓబుల్‌రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, గోనా ప్రతాప్, గౌరవకట్ల హరికష్ణ, కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, ఎంపిటిసి చిలకల వెంకటేశ్వరరెడ్డి, రావి శ్రీనివాసులు, మండల తెలుగు యువత అధ్యక్షుడు కర్నాటి భాస్కర్‌రెడ్డి, కొండ్రు విజయభాస్కరరెడ్డి, పి. నాగరాజు, టిడిపి నాయకులు, కార్యర్తలు తదిరతులు పాల్గొన్నారు.



బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

## బూచేపల్లికి సన్మానం

**ప్రజాశక్తి-దర్శి**

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని వారి నివాస గృహంలో తాళ్లూరు ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబరు వలి, సర్పంచులు వలి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా రాజసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వైవి. సుబ్బారెడ్డిని తాళ్లూరు జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి, బెల్లంకొండవారిపాలెం సర్పంచి పోశం సుమలత శ్రీకాంత్‌రెడ్డి, దర్శి మండల నాయకులు గంగిరెడ్డిపాలెం యలమందారెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ

**ప్రజాశక్తి-చీమకుర్తి**

ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఫిజియోథెరిపిపై అవగాహన కలిగి ఉండాలని ఎంఇఒ కె. శివాజీ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు ఫిజియోథెరిపిపై బుధవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ శరీరంలో పలు సందర్భాలలో వస్తున్న మార్పులకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టులు సంతోష్‌కుమార్, రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డిని కలిసిన గరికపాటి

**ప్రజాశక్తి- దర్శి**

కాప్సరాక్స్ వ్యవస్థాపకులు పెద్దిరెడ్డి శివభాస్కర్‌రెడ్డిని దర్శి నియోజక వర్గ జనసేన నాయకుడు గరికపాటి వెంకట్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాతృభూమికి సేవ చేయాలనే తపనతో రాజకీయాల్లోకి వచ్చిన వెంకట్‌ను అభినందించారు.

## పోకూరి రామకృష్ణారెడ్డికి సన్మానం

**ప్రజాశక్తి-చీమకుర్తి**

వైసిపి సాంస్కృతిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పోకూరి రామకృష్ణారెడ్డి, ఎస్‌టివిభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన పేరం శ్రీనివాసరావును అణగారిన కులాల ఐక్యవేదిక జెఎసి నాయకులు బుధవారం సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోకూరి రామకృష్ణారెడ్డి, పేరం శ్రీనివాసరావు పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా పదవులు దక్కాయన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అశోక్‌కుమార్,ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖాదర్ బాషా,పద్మశాలీయ సంక్షేమ సంఘం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కడవ రామకృష్ణా, మార్కెండేయ యువజన సంఘం అధ్యక్షుడు పొత్తూరి ఆంజనేయులు, జెఎసి మాజీ అధ్యక్షుడు కోటారాములు,జట్లా మురళీ,ఆర్‌డిఎఫ్ అధ్యక్షుడు ఇస్తర్ల శంకర్, వద్దిశంకర్ పాల్గొన్నారు.

## మీడియా సంస్థలపై దాడులు హేయం

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

**ప్రజాశక్తి-వెలిగండ్ల**


మీడియా సంస్థలపై దాడులు దారుణమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటమి తప్పదని తేలిపోవడంతో జగన్‌మోహన్‌రెడ్డి మీడియా సంస్థలు, ప్రతినిధులపై వైసిపి రౌడీ మూకలతో జగన్‌రెడ్డి దాడులు చేయి స్తున్నారు. చొక్కాలు మడతపెట్టండి అంటూ జగన్‌రెడ్డి సభల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో వైసిపి కార్యకర్తలు మీడియా ప్రతినిధులు, మీడియా సంస్థలపై దాడులకు పాల్ప డుతున్నారు. నియంతలకు, నిరంకుశత్వ పాలకులకు ప్రజాస్వామ్యంలో చోటు లేదని తెలిపారు. ఇలాంటి వారు కాలగర్భంలో కలిసిపోక తప్పదన్నారు. .ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, టిడిపి ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, జిల్లా అధికార ప్రతినిధి గవరకట్ల హరికష్ణ, వెలిగండ్ల ఎంపిటిసి చిలకల వెంకటేశ్వరరెడ్డి, కొండ్రు విజయభాస్కర్‌రెడ్డి, టి.సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

**దర్శి :** మీడియా కార్యాలయాలపై దాడి హేయయమైన చర్య అని టిడిపి మండల అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, పార్లమెంటు ఉపాధ్యక్షుడు మారెళ్ల వెంకటేశ్వర్లు అన్నారు. టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కర్నూలులో ఈనాడు కార్యాలయంపై దాడి చేయడం దారుణమన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, వైస్ చైర్మన్ గర్నెపూడి స్టీవెన్, క్లష్టర్ ఇన్‌ఛార్జి నారపుశెట్టి మధు, తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ బత్తుల శ్రీనాథ్, నాయకులు పారా గాలెయ్య, కోటేశ్వరరావు, సైదారావు, బాచిన శ్రీను,నారాయణ స్వామి పాల్గొన్నారు.

**యర్రగొండపాలెం :** ప్రశ్నించే గళం వింటేనే వైసిపి ప్రభుత్వానికి ఒణుకు పుడుతుందని, అందుకే ప్రతిపక్ష పార్టీలు, మీడియా అంటే భయమని తెలిపారు. ఆ భయాన్ని కప్పిపుచ్చుకునేందుకు మీడియా సంస్థలపై దాడులు చేయిస్తున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడారు. ఓటమి ఖాయమని తెలిసి ఉద్దేశ పూర్వకంగానే మీడియా సంస్థలు, ప్రతినిధులపై వైసిపి రౌడీలు దాడులు చేస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, బోడా చెన్న వీరయ్య, షేక్ మస్తాన్‌వలి, షేక్ వలి, కంచర్ల సత్యనారాయణ గౌడ్, తోటా మహేష్ నాయుడు, మంత్రూ నాయక్, కిశోర్, చెవుల అంజయ్య, వెంకట్రావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న మారం వెంకారెడ్డి

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

**ప్రజాశక్తి-చీమకుర్తి**

వైసిపి అద్దంకి నియోజకవర్గ పరిశీలకులు మారం వెంకారెడ్డి చర్చి, ఆలయాల నిర్మాణానికి విరాళం అందజేశారు. దేవరపాలెంలో నిర్మిస్తున్న చర్చి నిర్మాణానికి రూ.30 వేలు. చినగంజాం మండలం మున్నంగావారిపాలెంలో నిర్మిస్తున్న పోలేరమ్మ ఆలయ నిర్మాణానికి రూ.50,116 అందజేశారు. ఈ సందర్భంగా మారం వెంకారెడ్డి మాట్లాడుతూ మారం చినపేరిరెడ్డి చిన్నమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి గంగిరెడ్డి ఓబులరెడ్డి, పాస్టర్లు అబ్రహం, గుత్తిరాజు, రవి,రమేష్, జార్జి, మరిదాసు, ఏసుబాబు,బి ఏసుదాసు, ఆనందరావు, ఏసోబు,కోటేష్ ,మున్నంగివారిపాలెం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న హనిమిరెడ్డి

## వైసిపి అభిమానుల కేక్ కటింగ్

**ప్రజాశక్తి - మేదరమెట్ల**

ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మేదరమెట్టలో ఆయన అభిమానులు కేకును కట్ చేసి సంతోషం వ్యక్తం చేశారు. వైసిపి ఇన్చార్జ్ పి హనిమిరెడ్డి మాట్లాడుతూ వైవి సుబ్బారెడ్డి ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి టి వెంకటరమణ, వివిధ గ్రామాల సర్పంచులు, మేదరమెట్ల మాజీ సర్పంచ్ జజ్జర అనందరావు, నియోజకవర్గ వైసిపి పరిశీలకులు మారాం వెంకారెడ్డి, వైసీపీ మండల ఇన్చార్జ్ శర్మ పాల్గొన్నారు.



మెటీరియల్ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

## అనంతవరం పాఠశాల వార్షికోత్సవం

**ప్రజాశక్తి - కొల్లూరు**

మండలంలోని అనంతవరం జడ్పీహెచ్ స్కూల్ 64వ వార్షికోత్సవం ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. పూర్వ హెచ్ఎం డేనియల్, సుబ్బారావు హాజరై మాట్లాడారు. పాఠశాల పూర్వ విద్యార్థులు 97 – 98బ్యాచ్‌లోని జయలక్ష్మి, సుబ్బారావు, ఆంజనేయులు, గోపాల్, శ్రీను హాజరై ప్రస్తుత పదోతరగతి విధ్యార్థులను అభినందించారు. విద్యార్థుల పరీక్షలకు ఉపయోగపడి మెటీరియల్ అందించారు. విద్యార్థులందరికీ బుక్స్, పెన్సిళ్ల, స్కేలు, పెన్నులు, నోట్ బుక్కులు అందించారు.



శనగ పంట పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

## శనగ పంట పరిశీలన

**ప్రజాశక్తి - పర్చూరు**

మండలంలోని వీరన్నపాలెం గ్రామంలో నూతన శనగ వంగడాలను నంద్యాల పరిశోధన స్థానం మినీ కిట్టు దశలో ఉన్నటువంటి ఎన్‌బెగ్833, ఎన్‌బెగ్844, తెల్లశనగ రకాలను పరిశీలన నిమిత్తం నంద్యాల పరిశోధన స్థానం నుండి సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ వీర జయలక్ష్మి, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ జె మంజునాథ్, డాక్టర్ రాకేష్ శ్రీవాత్సవ, హైదరాబాద్ సీనియర్ సైంటిస్ట్, ఇక్రిశాట్ నుండి పరిశీలన నిమిత్తం గ్రామంలో బుధవారం పర్యటించారు. ఈ పర్యటనలో వీరన్నపాలెం అభ్యుదయ రైతు కారుమంచి బుజ్జి బాబు క్షేత్ర పరిశీలన చేశారు. శనగ సాగులో మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు శాస్త్రవేత్తలు తెలిపారు. కార్యక్రమంలో రైతు సహాయ వేదిక బాధ్యులు బి గోపాలకృష్ణ, దమ్మాలపాటి శ్రీనివాసరావు, ఇతర రైతులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఉంటాం

**ప్రజాశక్తి - బాపట్ల**



పరామర్శిస్తున్న కోన రఘుపతి

మండలంలో ముత్తాయపాలెం గ్రామంలో బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితుడు గవిని శ్రీరాములు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటా మని ఎంఎల్ఎ కోన రఘుపతి తెలిపారు. అగ్ని ప్రమాదానికి గురైన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

# మండల సమావేశం నిరవధిక వాయిదా

**ప్రజాశక్తి - మెదరమెట్ల**



ఆఫీస్ బయట నిలిచిన ఎంపీటీసీ, సర్పంచులు, అధికారులు

కొరిసపాడు మండల సర్వసభ్య సమావేశం బుధవారం జరగాల్సి ఉండగా కోరం లేదంటూ ఇఓఆర్డి బుధవారం నిరవధిక వాయిదా వేశారు. 14మంది ఎంపీటీసీ సభ్యులకు గాను తొమ్మిది మంది సభ్యులు హాజరైనప్పటికీ గత కాలం నుండి ఇప్పటివరకు వచ్చిన గ్రాంట్లు, ఎలా ఖర్చు పెట్టారనే అంశాన్ని బహిరంగంగా సభలో తెలియపరిస్తేనే తాము సమావేశానికి హాజరైనట్లు సంతకాలు చేస్తామని పత్రాన్ని ఈఓఆర్డీకి అందించారు. ముందు సంతకాలు చేయండి, తర్వాత చర్చిద్దామనే అంశానికి సభ్యులు ఒప్పుకోకపోవడంతో చేసేదిలేక సమావేశాన్ని వాయిదా వేశారు. అనంతరం 9మంది సభ్యులు బయటికి వచ్చి పత్రిక విలేకరులతో మాట్లాడారు. వీరు ఎంపీపీ అయిన దగ్గర నుండి ఇప్పటివరకు ఎంత ఖర్చు పెట్టారో లెక్కలు తెలియాల్సి ఉంది. ఆ లెక్కలు తేలితేనే తాము సమావేశానికి హాజరవుతామని చెప్పారు. ప్రస్తుతం ఎంపీపీగా ఉన్న సాదినేని ప్రసన్న కుమారి మస్తానరావు వైసీపీలో లేరు. కాబట్టి వాళ్లు ఎంపీపీగా కొనసాగే అవకాశం లేదని, వెంటనే రాజీనామా చేయాలని సభ్యులంతా ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఎంపీపీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు ఇచ్చారు. చేసేది లేక చెప్పలేక ఎంపీపీ వెళ్లిపోయారు. అనంతరం జడ్పిటిసి టి వెంకటరమణ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఎంపీపీ, వైసీపీలో లేరు కనుక వైసిపిలో ఉన్న రావినూతల వన్ సభ్యురాలైన చెంచులక్ష్మిని ఎంపీపీగా చేసుకుంటామని స్పష్టంగా చెప్పారు. వివిధ శాఖల అధికారులు హాజరైనప్పటికీ ఎటువంటి చర్చ నడవకుండానే సమావేశం ముగిసినట్లైంది.

# సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరం

**ప్రజాశక్తి - రేపల్లె**



ఇంటింటికీ టిడిపి పదకాలు వివరిస్తున్న అనగాని

చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరమని టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని శింగుపాలెం గ్రామంలో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు బాబు షఉరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని బుదవారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టిడిపి ప్రవేశపెట్టిన షఉరిటీ బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బాబు షఉరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పేదలకు వరమని అన్నారు. సూపర్‌సిక్స్ పథకాలను ప్రతి ఇంటికీ వివరించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, మన భవిష్యత్తు బాగుపడాలన్న వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుని, అనగాని సత్యప్రసాద్ ను గెలిపించుకుందామని అన్నారు. వైసీపీ ఎన్నికలకు ముందు అనేక సుష్ట వాగ్దానాలు చేసి ప్రజలను నమ్మించి ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని లూటి చేశారని అన్నారు. ఇలాంటి దగా ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన సమన్వయంతో గెలుపు ఖాయమని అన్నారు. కార్యక్రమంలో కమతం శివ, రేపల్లె రామాంజనేయులు, ధర్మ తేజ పాల్గొన్నారు.

# మంచి ఆహారం తీసుకుంటే ప్రశాంతత

**ప్రజాశక్తి - శింగరాయకొండ**



మాట్లాడుతున్నా రామచంద్రమూర్తి

వల్లూరు రైస్ కృష్ణ సాయి పాలిటెక్నిక్ కళాశాల్లో పిరమిడ్ టిఆర్ స్పిరిట్యూయల్ సొసైటీ, రాగా ఉమెన్ ఎంపవర్మెంట్ సంయుక్తంగా డిప్లమా విద్యార్థులకు మెడిటేషన్ ఉపయోగలు వివరించారు. కళాశాల కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మెడిటేషన్, పిరమిడ్ ట్రైనర్ టి రామచంద్రమూర్తి విద్యార్థినీ, విద్యార్థులు మంచి ఆహారం తీసుకుంటే ప్రశాంతంగా ఉంటారని వివరించారు. ఎన్నో మానసిక సమస్యలు వస్తున్నా ఈ సమయంలో ప్రశాంతత అవసరమని వివరించారు. కార్యక్రమంలో ఆలపాటి ప్రశాంతి, ఆలపాటి హిమ, శిద్దా ప్రవళిక, కళాశాల డైరెక్టర్ ఎవి భాస్కరరావు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జెవి రమేష్‌బాబు, అధ్యాపకురాలు కె స్రవంతి పాల్గొన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న బుచ్చయ్య

## విద్యార్థినికి అభినందనలు

**ప్రజాశక్తి - నగరం**

మార్చి 5 నుండి 9వరకు థాయిలాండ్‌లో జరిగే ఏషియన్ చాంపియన్ షిప్ (వాటర్ స్పోర్ట్స్) లో స్థానిక శ్రీవెలగపూడి రామకృష్ణ కళాశాల కళాశాల బిఎస్‌సి ప్రథమ సంవత్సరం విద్యార్థిని నాగిడి గాయత్రి ఇండియా తరఫున పాల్గొంటుంది. తమ కళాశాల విద్యార్థిని మొట్ట మొదటిసారిగా ఇంటర్నేషనల్ ఈవెంట్లో ఇండియా తరపున ప్రాతినిధ్యం వహిస్తుందని కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి, పీజీ డైరెక్టర్ డాక్టర్ కేసిన సురేంద్రబాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాగంటి సుధాకరరావు తెలిపారు. ఆమెను అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, ఫిజికల్ డైరెక్టర్ వి సాంబ మూర్తి అభినందించారు.

## ప్రజాస్వామ్యంపై దాడి దుర్మార్గం

**ప్రజాశక్తి - రేపల్లె**

అనంతపురం జిల్లా రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్టుపైన, కర్నూలులో ఈనాడు పాత్రికేయులు, కార్యాలయాలపై అధికార పార్టీ నాయకులు దాడులకు తెగబడటం అప్రజాస్వామికమని జై భీమ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దోవా రమేష్ రాంజీ తీవ్రంగా ఖండించారు. స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో బుధవారం మాట్లాడారు. ఆయా ఘటనలకు పాల్పడిన బాధ్యులను గుర్తించి కఠిన శిక్ష పడేలాగా చేయాలని కోరారు.

## టైలర్స్ డే కరపత్రం ఆవిష్కరణ

**ప్రజాశక్తి - చీరాల**

ఈ నెల 28న ప్రపంచ టైలర్స్ దినోత్సవం కరపత్రాన్ని అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం ఆవిష్కరించారు. టైలర్స్ ప్రాముఖ్యత, సమస్యలు ప్రభుత్వానికి వివరించేందుకు టైలర్స్ ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ప్రభుత్వానికి తమ ఆవేదన వినిపించేలా ఐక్యం కావాలని కోరారు. టైలర్స్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహికులు కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణరావు, జనరల్ సెక్రెటరీ పలివెల శ్రీనువాసరావు, కోశాధికారి బిట్టా అప్పారావు, సహాయ కార్యదర్శి పులపా రాంబాబు పాల్గొన్నారు.



మెట్టగౌడపాలెంలో టిడిపి ప్రచారం చేస్తున్న నాయకులు

## విస్తృతంగా టిడిపి ప్రచారం

**ప్రజాశక్తి - చెరుకుపల్లి**

మండలంలో విస్తృతంగా టిడిపి నాయకులు ప్రచారం నిర్వహించారు. బాబు షఉరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపిస్తే సంక్షేమ పథకాల అమలులో నూతన ఒకరవడి తీసుకొస్తామని అన్నారు. మండలంలోని బలుసులపాలెం పంచాయితీ మెట్టగౌడపాలెంలో పర్యటించారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు పేరం శంకర్ బాబు, సీనియర్ నాయకులు పూషడపు కుమారస్వామి, ఎంఆర్‌కె మూర్తి, కందుల వెంకటేశ్వరరావు, నాగుల పున్నారావు, పిట్టు శ్రీనివాసరెడ్డి, రామ సుబ్బారెడ్డి, శ్రీనివాసరావు, నాగుల నరేంద్ర, కాటూరి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.



గోడ పత్రిక నావిష్కరిస్తున్న హనిమిరెడ్డి

## జాబ్‌మేళా గోడపత్రిక ఆవిష్కరణ

**ప్రజాశక్తి - అద్దంకి**

ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం, వైసిపి ఇంచార్జ్ పానెం చిన్న హానిమిరెడ్డి సంయుక్తంగా స్థానిక బలిజపాలెం బంగళా రోడ్డులోని ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 27న జాబ్‌మేళా జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళాకు సంబందించిన గోడ పత్రికను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఈ తమ్మాజీ, జిల్లా ప్లేస్మెంట్ అధికారి శ్రీనివాస్ బీగాల, కొరిసపాడు ఇన్చార్జ్ శర్మ, అద్దంకి రూరల్ ఇన్చార్జి శ్రీనివాసరెడ్డి, పట్టణ ఇన్చార్జి నరసింహారెడ్డి, ఎఎంసీ చైర్మన్ ఆనంద్, మున్సిపల్ చైర్మన్ ఎస్తేరమ్మ పాల్గొన్నారు.




కళాజాత నిర్వహిస్తున్న బందం

## ఎయిడ్స్ వ్యాధిపై కళాజాతా

**ప్రజాశక్తి - శింగరాయకొండ**

స్థానిక కందుకూరు రోడ్, రైల్వేరోడ్ నందు ఎపి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు మదర్ లాండ్ సొసైటీ ఆధ్వర్యంలో జయరావు కళాజాత బందంచే హెచ్ఐవి వ్యాధి వ్యాప్తి, నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు, సుఖ వ్యాదుల గురించి నాటక రూపంలో ప్రదర్శన చేశారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధని, కరోనా అంటువ్యాధని కళాకారులు పాటలు, నాటికల ద్వారా ప్రదర్శించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి ప్రధానంగా నాలుగు మార్గాల ద్వారా వస్తుందని, మరే కారణం ద్వారా ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందదని వివరించారు. కళాబృందం నాయకుడు జయరావు, ప్రాజెక్ట్ మేనేజర్ జి శుభకిరణ్, ఎఎన్ఎం ఆశా సంధ్య, ఔట్రీచ్ వర్కర్స్ నాగమణి, వెంకట్రావు, హైమావతి, రామకోటయ్య, సుభాషిణి, సునీత, మరియమ్మ పాల్గొన్నారు.

## 27న జాబ్‌మేళా

**ప్రజాశక్తి - అద్దంకి**

ఈనెల 27న జాబ్ మేళా నందు హెటెరో ల్యాబ్స్ లిమిటెడ్, కృష్ణ పట్నం పోర్ట్, గ్రీన్‌టెక్ ఇండస్ట్రీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్, బ్యాంకు అఫ్ బరోడా, ఐసీఐసీఐ బ్యాంక్, డైకిన్, రిలయన్స్ జియో, యాక్సిస్ బ్యాంక్, జోయాలుకాస్ వంటి 20కిపైగా కంపెనీలు అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఈ తమ్మాజీరావు తెలిపారు.

# విలువలకు సరైన పునాది మాతృభాష


కవుల చిత్రపటాల ప్రదర్శనలో హెచ్‌ఎం నాగేశ్వరరావు


విజేతలకు బహుమతులు అందిస్తున్న పేరిరెడ్డి

**ప్రజాశక్తి - అద్దంకి**

మాతృభాష దినోత్సవం సందర్భంగా మండలంలోని మైలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన భాషావేత్తలు, కవుల చిత్రపటాల పదర్శనను హెచ్‌ఎం ఎస్ నాగేశ్వరరావు ప్రారంభించారు. ప్రాచీన కవులు, ఆధునిక కవులు, అష్టదిగ్గజ కవులు, భాషా కోధులు, తెలుగు సాహితీవేత్తలు, మాతృభాష తెలుగుకు సేవ చేసిన ఘనుల 116చిత్ర పటాలు పదర్శించడం సంతోషమని తెలిపారు. మాతృభాషలో రాణిస్తే అన్ని భాషల్లో పట్టు ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు మాతృభాషలో చక్కని విద్యా పునాదులు, విలువలు అలవడుతాయని అన్నారు. ఇతర భాషలు నేర్చుకోవడంలో తప్పులేదని అన్నారు. మాతృభాషను చులకనగా భావించ కూడదని అన్నారు. విద్యార్థులు ఏ భాషనైనా నేర్చుకొని ముందుకు సాగాలంటే అందుకు మాతృభాష చక్కగా దోహద పడుతుందని అన్నారు. భువన విజయం పద్యాల పోటీలు నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులు రమేష్ ఏర్పాటు చేసిన ప్రదర్శనలో ఉపాధ్యాయులు వై వెంకటరావు, ఎస్ శ్రీనివాసులు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

**ఇంకొల్లు రూరల్ :** మండలంలోని ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాల్లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం పిడపర్తి పేరిరెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు వ్యాసరచన, పాటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. దేశభక్తికి ప్రతి రూపం తెలుగు భాష, తెలుగు భాష తియ్యదనం, తెలుగు భాష గొప్పదనం గురించి తెలుసుకున్న వాళ్ళకి తెలుగే ఒక మూలధనమని, ఒక సినీ కవి కలం నుండి జాలువారిన అక్షర సత్యం ఇది, అమ్మ అనే పిలుపుతోనే తెలుగులోని మాధుర్యాన్ని తెలియజేస్తుందని గుర్తు చేశారు. అన్ని చోట్ల తెలుగులోనే మాట్లాడాలని అన్నారు. తెలుగుభాష ప్రాముఖ్యత అందరికీ చాటి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పర్వతనేని పావని, భవనం శివలీల, పెండ్యాల పావని, బండారు అనిల్ కుమార్, అంబటి సురేష్, సిహెచ్ శ్రీవిద్యలక్ష్మి, గోబిదేశి ఆదినారాయణ, వి బ్రహ్మయ్య, గోరంట్ల సంధ్యారాణి, అంబటి అపర్ణ, కంభాలపాటి నరసయ్య పాల్గొన్నారు.

**బాపట్ల :** తల్లిపాల వంటి అమ్మ భాషను విస్మరిస్తే జాతి మనుగడ ముందుకు సాగదని ప్రముఖ కవి, అధ్యాపకులు, అష్టావధాని చంద్రమౌళి రామారావు అన్నారు. సాహితి భారతి ఆధ్వర్యంలో స్థానిక సీనియర్ సిటిజన్ కార్యాలయంలో బుధవారం జరిగిన మాతృభాష దినోత్స సభలో ఆయన మాట్లాడారు. సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షులు జీవి బ్రహ్మం అధ్యక్షత వహించి సభలో రామారావు మాట్లాడుతూ పరభాషపై మక్కువతో మాతృభాషను విస్మరిస్తున్నారని అన్నారు. మాతృభాషను కాపాడు కోవాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. కవి, నాటక రచయిత, చరిత్ర పరిశోధకులు మన్నే శ్రీనివాసరావు, పద్యకవి, రచయిత సందాని శ్రీరాములు, చంద్రమౌళి రామారావు, రచయితలు రావూరి నరసింహవర్మ, ఆదం షఫీ, ఎం మాలాద్రిరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తిని సన్మానించారు. కార్యక్రమంలో బొలగాని వెంకటేశ్వర్లు, మోహన్ కుమార్, దీవి శ్రీనివాసమూర్తి, ఎస్ గుప్తా, ఎంఎల్ ప్రసాద్, కృష్ణారావు, బందాబాబు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

**రేపల్లె :** మాతృ భాష గొప్పదనాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రిన్సిపల్ రవిచంద్ర కుమార్ అన్నారు. స్థానిక ఎబిఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం వేడుకలు బుదవారం ఘనంగా నిర్వహించారు. ఒక జాతి చరిత్ర, సంస్కృతి ఆయా మాతృభాషలోనే ఉంటుందని అన్నారు. కావున మాతృభాష పరిరక్షణ మనందరి బాధ్యతని గుర్తు చేశారు. డాక్టర్ నందనవనం శ్రీనివసరావు మాట్లాడుతూ మాతృ భాష పరిరక్షణలో నేడు మాధ్యమాల కృషిని గురించి, తెలుగు పద్యం, భాష గొప్పతనాన్ని తెలియజేస్తూ, విద్యార్థుల్లో సామాజిక స్పృహను, మానసిక వికాసాన్ని, విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలని కోరారు. జాతి ఉనికి, సంస్కృతి, చరిత్రకు ఆధారం, కావున నేటి సమాజానికి విద్యార్థులకు ఎంత అవసరమో తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ నాడూ మాతృభాష దినోత్సం జరుపుకుంటున్నారు. బాష లేనిదే జాతికి ఉనికి లేదు అని అందరూ గుర్తుంచి మన బాషను అందరూ కాపాడు కోవాలని, ఇది మనందరి బాధ్యత అన్నారు. కార్యక్రమానికి ఐజి ఎసి కోఆర్డినేటర్ నరసయ్య, వైస్ ప్రిన్సిపల్ ఎ కోటేశ్వరావు, వి ఆనందరావు, అధ్యాపకులు ఎం భీమయ్య, కె సురేష్ కుమార్ పాల్గొన్నారు.


బాపట్ల రామారావును సన్మానిస్తున్న నిర్వాహకులు


రేపల్లె మాతృభాషా దినోత్సవంలో ప్రిన్సిపాల్ రవిచంద్ర


నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న అశోక్ బాబు

## కార్యాలయానికి ఆధునిక హంగులు

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

ఆధునిక హంగులతో రూపు దిద్దుకున్న మండల పరిషత్ కార్యాలయ భవనం వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు చేతుల మీదగా బుధవారం ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా భవనం ఎలాంటి రంగులకు నోచుకోకుండా అస్తవ్యస్తంగా ఉండటంతో మండల పరిషత్ నిధుల నుండి రూ.14లక్షలు కేటాయించి రంగులు దిద్దటం, గదుల్లో టైల్స్ నిర్మాణం చేపట్టారు. ఈ భావన ప్రారంభోత్సవం అనంతరం స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వాలంటీర్లకు వందనం సభలో అశోక్ బాబు వాలంటీర్లకు సేవ అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ డివి లలితకుమారి, జడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి, మండల ఉపాధ్యక్షులు కె పిచ్చయ్య శాస్త్రి, సర్పంచి దారా రవీకరణ్మయి, కో ఆప్షన్ సభ్యులు షేక్ సలీం, ఎంపీడీఒ మల్లికార్జునరావు, పంచాయతీరాజ్ ఎఈ రామచంద్రరావు, కాంట్రాక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

## బాలాజీని కలిసిన నాయకులు

**ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్**

మండలంలోని పలువురు వైసీపీ ఇన్‌చార్జి యడం బాలాజిని మర్యాద పూర్వకంగా బుధవారం కలిశారు. వైసిపి అధిష్టానం నూతనంగా బాధ్యతలు అప్పగించటంతో బాలాజిని ఇంకొల్లు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి అభినందించారు. బాలాజిని కలిసిన వారిలో వంకాయలపాడు సర్పంచ్ భర్త గద్దల మహేష్, పూసపాడు సర్పంచ్ భర్త పి రాంబాబు, నాయకులు అడపా సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

# జర్నలిస్టులపై దాడికి నిరసనగా ర్యాలీ



తహశీల్దారుకు వినతి పత్రం ఇస్తున్న పాత్రికేయులు

**ప్రజాశక్తి - సంతమాగులూరు**

పాత్రికేయులపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదమని ఏపీడబ్ల్యూజే నాయకులు బలుపులూరి కృష్ణారెడ్డి అన్నారు. రాప్తాడులో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి విలేఖరిపై వైసీపీ మూకలు దాడి చేసి గాయపరచడాన్ని, కర్నూలు ఈనాడు కార్యాలయంపై జరిగిన దాడిని ఖండించారు. పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా దాడులు చేస్తున్నారని అన్నారు. ప్రజా ప్రతి నిధులు ఇలాంటి దాడులను ప్రోత్సహించడం మంచిది కాదన్నారు. సిఎం సభలోనే పాత్రికేయులకు భద్రత లేక పోతే ఎలా అని ప్రశ్నించారు. అనంతరం తహశీల్దారు టీ ప్రశాంతికి వినతి పత్రం అందజేశారు. పాత్రికేయులు ఓర్సు కొండలు, కోటేశ్వరరావు, సుబ్బారావు, ఆంజనేయులు, కాలేషా, సుబ్బారావు, నాగూర్ పాల్గొన్నారు.

**భట్టిప్రోలు :** జర్నలిస్టులపై అధికార వైసిపి నాయకులు దాడులు చేయటాన్ని నిరసిస్తూ స్థానిక రథం సెంటర్లో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి టిడిపి, సిపిఎం, ఎస్ఎఫ్ఐ, సిపిఐ మద్దతు ప్రకటించారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ వైఎస్ జగన్మో హన్‌రెడ్డి అరాచక పాలన కొనసాగిస్తున్నారని ఆరోపిం చారు. పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా వ్యవహరిం చటం సరైనది కాదని అన్నారు. దాడులకు బాధ్యులైన వైసీపీ రౌడీ మూకలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఊట్ల నరసింహారావు, కుంచే వెంకటేశ్వం రావు, లాలా లజపతిరాయ్, బాలాజీ, కిరణ్, రాజు, జి నాగ రాజు, పి మనోజ్, తనుగుంట్ల సాయిబాబా, మల్లికార్జున రావు, మాచర్ల నాగరాజు, కనపర్తి సుందరరావు, వామనపల్లి కోటేశ్వరరావు, వై జయశీలరావు పాల్గొన్నారు.


జర్నలిస్టుల ర్యాలీలో మాజీ మంత్రి ఆనందబాబు

# పదో తరగతి పరీక్షలపై 24న సమావేశం

**ప్రజాశక్తి - బాపట్ల**

జిల్లాలో మార్చిలో జరిగే పదో తరగతి పరీక్షలకు నియమించిన ఛీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ అధికారుల సమావేశం ఈనెల 24న జరుగుతుందని డిఇఓ కె నారాయణరావు బుధవారం తెలిపారు. బాపట్ల డివిజన్లో ఉదయం 9:30 గంటలకు బాపట్ల పబ్లిక్ స్కూల్లో నిర్వహిస్తారని తెలిపారు. చీరాల డివిజన్ ప్రాంత అధికారులకు పేరాల ఎఆర్ఎం హైస్కూల్( చీరాల)లో మధ్యాహ్నం 2గంటలకు జరుగుతుందని తెలిపారు. పరీక్షల విధులకు కేటాయించిన ఛీఫ్ సూపరింటిండెంట్, డిపార్టుమెంటల్ అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు. దీనిపై ఆయా మండలాల ఎంఇఓలు జిల్లాలో రెండు ప్రాంతాల్లో జరిగే సమావేశాలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.

## రెండు ఆర్టీసీ బస్సులు ఢీ

### ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు

**ప్రజాశక్తి - పర్చూరు**


ప్రమాదానికి గురైన బస్సు

మండలంలోని బోడవాడ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. గుంటూరు వైపు వెళుతున్న ఆర్డినరి ఆర్టీసీ బస్సును ఎదురుగా వచ్చిన ఎక్స్ ప్రెస్ బస్సు బలంగా ఢీకొని ప్రక్క నుండి రాసుకుంటూ పోవడంతో ప్రమాదం చోటు చేసుకుంది. అతివేగమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ప్రమాదంలో గుంటూరుకు చెందిన ఎం తిరుపతమ్మ, తిమిడితపాడుకు చెందిన కంభంపాటి అక్కమ్మ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను పర్చూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తీవ్ర గాయాలైన తిరుపతమ్మను మెరుగైన చికిత్స కోసం గుంటూరుకు తరలించారు.

## లాడ్జీపై నుండి పడి వ్యక్తి మృతి

**ప్రజాశక్తి - చీరాల**


కరుణకుమార్

ఓ లాడ్జి భవనంపై నుండి జారీ పడటంతో వ్యక్తి మృతి చెందాడు. స్థానిక రైల్వే స్టేషన్ ఎదురుగల లాడ్జిలో చోటు చేసు కుంది. బీమవరం వ్యవసాయ శాఖ లో అటెండర్‌గా కరుణ కుమార్ (42) పని చేస్తున్నాడు. వేటపాలెం లో ఓ ఇంట్లో జరిగే శుభకార్యానికి హాజరైయ్యేం దుకు స్నేహితులతో కలిసి చీరాలకు వచ్చాడు. తెల్లవారు జామున మద్యం మత్తులో ఫోన్‌లో మాట్లాడుతు ప్రమాద వశాత్తు భవనం నుంచి జారి పడి పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న ఒకటో పట్టణ సీఐ శేషగిరిరావు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


కుక్కల వెంకటేశ్వరరావును పరామర్శిస్తున్న ఆనందబాబు

## టిడిపి నేతకు ఆనందబాబు పరామర్శ

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

టిడిపి పట్టణ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు అనారోగ్యానికి గురై ఇంటి వద్ద చికిత్స పొందుతుండగా ఆయనను మాజీమంత్రి నక్కా ఆనందబాబు బుధవారం పరామర్శించారు. వెంకటేశ్వరరావు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, బిసి సంఘం అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు, మాచర్ల నాగరాజు, టిడిపి మండల మాజీ అధ్యక్షులు వై కరణ శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ ఎడ్ల జయశీలరావు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**ప్రజాశక్తి - చీరాల**

మండలంలోని వాడరేవు రహదారిలో బుధవారం జరిగిన ప్రమాదంలో వాడరేవు గ్రామానికి చెందిన శశిధర్ (20) అనే యువకుడు తన ద్విచక్ర వాహనంలో పెట్రోలు పూర్తిగా అయిపోగా వాహనాన్ని చౌక్ వేసుకొని వాడరేవు నుండి చీరాల రోడ్డులోని పెట్రోల్ బంకు బయలు దేరాడు. అయితే ద్విచక్ర వాహనం ఆగిపోతూ ఉండటంతో ఎక్స్ లెటర్ పెంచుతూ వేగంగా నడుపుతూ ప్రమాదవశాత్తు రోడ్డు వెంట ఉన్న చెట్టుకు ఢీకొని తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం గమనించిన స్థానికులు అతనిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్య పరీక్షలు చేసిన వైద్యులు యువకుడు మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఏరియా వైద్యశాలకు చేరుకొని వివరాలు సేకరించారు.

# నేడు తవనం చెంచయ్య వర్ధంతి సభ

**ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్**



సిపిఎం జిల్లా పూర్వ కార్యదర్శి, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే తవనం చెంచయ్య వర్ధంతి సభ గురువారం ఉదయం 9.30 గంటలకు ఒంగోలులోని సుందరయ్య భవనంలో జరుగుతుందని పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. చెంచయ్యకు నివాళులర్పించే కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు రావాలని కోరారు.

# 29 నుంచి పొగాకు కొనుగోళ్లు

**ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో**

రాష్ట్రంలో ఈనెల 29 నుంచీ దశలవారీగా పొగాకు వేలం ప్రారంభించాలని పొగాకు బోర్డు నిర్ణయించింది. గుంటూరులో బుధవారం నాడు పొగాకు బోర్డు సమావేశం జరిగింది. సమావేశంలో బోర్డు ఛైర్మన్ చిడిపోతు యశ్వంత్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు, వైస్ ఛైర్మన్ గుత్తా వాసుబాబు, వ్యాపారసంఘాల ప్రతినిధులు, రైతుసంఘాల నేతలూ పాల్గొన్నారు. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని వేలం తేదీలను ఖరారు చేసినట్లు జిల్లాకు చెందిన యువ వ్యాపారవేత్త, బోర్డు వైస్ ఛైర్మన్ గుత్తా వాసుబాబు తెలిపారు. మొదటి దశలో ఈ నెల 29న ఒంగోలు, కొండపి కేంద్రాల్లో వేలం ప్రారంభం కానుంది. రెండో దశలో మార్చి ఆరున కందుకూరు 1, 2 కేంద్రాలు, వెల్లంపల్లిలో వేలం ప్రారంభిస్తారు. మూడోదశగా మార్చి 14న ఒంగోలు-2, కనిగిరి, పొదిలి, దేవరపల్లి, గోపాలపురం, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం కేంద్రాల్లో వేలం ప్రారంభం కానుంది. వేలం కేంద్రాలను సిద్ధం చేసి రైతులు తెచ్చిన బేళ్లకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని బోర్డు ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ వెల్లడించారు.

ఎన్నికల బాధ్యతలు

# సమర్ధవంతంగా నిర్వహించండి

**- అధికారులకు జేసీ ఆర్.గోపాలకృష్ణ ఆదేశం**

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

జిల్లాలో రానున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల వ్యయ నిర్వహణపై కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకొని.. అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ తెలిపారు. స్థానిక స్పందన సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ నిర్వహణ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల అధికారులకు బుధవారం శిక్షణా కార్యక్రమం జరిగింది. తొలుత జిల్లా ఆడిట్ అధికారి శంకర నారాయణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి భరద్వాజ్, కమర్షియల్ టాక్స్ అధికారులు ఎన్నికల వ్యయ నిర్వహణలో భాగంగా చేపట్టాల్సిన విధులు, పంపవలసిన రోజూ వారీ నివేదికలు, ఎన్నికల సంఘం రూపొందించిన సి విజిల్ యాప్, ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ యాప్‌లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శ్రీలత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కందుల నారాయణరెడ్డి

పది వేల మెజార్టీ రాకపోతే

# తల నరుక్కుంటా..

**- ప్యాకేజీ ఇస్తామన్నోళ్లను చెప్పుతో కొట్టాలి**
**- మాజీ ఎమ్మెల్యే 'కందుల'**

**ప్రజాశక్తి-మార్కాపురం**

తెలుగుదేశం పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బుధవారం ఆవేశపూరిత వ్యాఖ్యలు చేశారు. మార్కాపురంలో తనకు 10 వేల మెజార్టీ రాకపోతే తల నరుక్కుంటానన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీలతో స్థానిక జవహార్‌నగర్ కాలనీలో బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మార్కాపురం పట్టణంలో పది వేల ఓట్ల మెజార్టీ తనకు రాబోతోందని చెప్పారు. పది వేల మెజార్టీ రాకపోతే గడియారం స్తంభం సెంటరులో తల నరుక్కుంటానని గట్టిగా చెప్పారు. తనకు రోడ్డు ప్రమాదం జరిగిన తరువాత తిరిగే ఓపిక లేకపోయినా గడపగడపకూ తిరుగుతున్నానని చెప్పారు. తన కుటుంబ సభ్యులు సైతం ఇంటింటికీ వస్తున్నారని చెప్పారు. తాను పడ్డ శ్రమకు తగిన ఫలితం ఉంటుందన్నారు. కొందరు నేతలు, కీలకమైన వ్యక్తులకు ప్యాకేజీ ఎర చూపుతున్నారని ఆరోపించారు. ప్యాకేజీల ఎర చూపే వారిని చెప్పుతో కొట్టాలన్నారు. ఎవరి కొంపలు కూల్చేందుకు ప్యాకేజీలు ఇస్తున్నారని ప్రశ్నించారు. తాము భూములు కొనుక్కుంటే హక్కు పత్రాలపై ఎవడి ఫొటోనో ముద్రించడం ఏమిటని, వాడేమైనా మా అయ్యకు పుట్టాడా? అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను పరోక్షంగా దుయ్యబట్టారు. అంతకు ముందుగా టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడారు. మార్కాపురంలో కందుల నారాయణరెడ్డి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోతున్నారని, ముస్లిం ఓటర్లంతా కందుల నారాయణరెడ్డి విజయానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, ముస్లిం మైనార్టీ నాయకులు డి.మస్తానయ్య, పిహెచ్ ఖాన్ పాల్గొన్నారు.

# 2029లో నియోజకవర్గాల పునర్విభజన

**- ప్రజల కోసం అలిగాను కాబట్టే 20 వేల మందికి పట్టాలు ఇవ్వగలుగుతున్నాం..**
**- మాజీ మంత్రి బాలినేని**



ర్యాలీలో పాల్గొన్న దద్దాల, బాలినేని, చెవిరెడ్డి

**ప్రజాశక్తి-కనిగిరి**

2029లో నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని, అప్పుడు ఒక నియోజక వర్గానికి దద్దాల నారాయణ యాదవ్ బిసి, మరొక నియోజకవర్గానికి చింతలచెరువు సత్యనారాయణరెడ్డి ఓసీకి వైసిపి సీట్లు పార్టీ కేటాయిస్తుందని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కనిగిరి వైసిపి నూతన ఇన్చార్జిగా నియమితులైన దద్దాల నారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమం కనిగిరి పవిత్ర ఫంక్షన్ హాల్ లో బుధవారం కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్‌గఫార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పార్టీ శ్రేణులను విస్మరిస్తే ఒక్కసారి మాత్రమే ఎమ్మెల్యే అవుతారని అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని చూసి వైసీపీ శ్రేణులు విభేదాలు వీడి పార్టీ నియమించిన వైసీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌ని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సత్యనారాయణరెడ్డికి పార్టీ అధికారంలోకి మళ్లీ వచ్చిన వెంటనే సముచిత స్థానం కల్పిస్తామన్నారు. త్వరలో వెలిగొండ ప్రాజెక్టును సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించి ప్రజలకు అంకితం చేస్తారని చెప్పారు. తాను అలిగానంటూ మీడియాలో ప్రచారం జరుగుతోందని.. ఎవరి కోసం అలిగానని ప్రజల కోసమే అని, ఫలితంగా 20 వేల మంది పేదలకు పట్టాలు ఇవ్వగలుగుతున్నామని తెలిపారు. రీజనల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సారథ్యంలో అందరం కలిసి పని చేద్దామని ఆదరించి గెలిపించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటిలోని వారిని సీఎం జగన్ లక్షాధికారి చేశారని అటువంటప్పుడు వై నాట్ 175 ఎందుకు రాదని అన్నారు. రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైసిపి అభ్యర్థుల విజయం కోసం ఐక్యంగా అందరం కలిసి పని చేద్దామని తెలిపారు. వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్తనైన తనకు సీటు కేటాయించిన సిఎంకు, బాలినేనికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. తొలుత భారీ ర్యాలీతో సభా ప్రాంగణం వద్దకు చేరుకున్నారు.

**ఎమ్మెల్యే బుర్రా, మాజీ ఎమ్మెల్యే కదిరి గైర్హాజరు**

నారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమానికి కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు గైర్హాజరయ్యారు. కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి, కనిగిరి మున్సిపల్ వైస్ ఛైర్మన్లు పులి శాంతి, రాచపూడి మాణిక్యరావు, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, అత్యల జఫన్య, గాయం, వైస్ ఎంపీపీలు లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, ధనుంజయ్, పార్వతి,జడ్పిటిసిలు మడతల కస్తూరి రెడ్డి, మేకల శ్రీనివాసులు, వైసీపీ నాయకులు తమ్మినేని సుజాత రెడ్డి, సిరుప గోవర్ధన్ రెడ్డి, వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.



అర్జీ ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి: యుటిఎఫ్

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

జిల్లాలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా విద్యా శాఖాధికారి డి.సుభద్రను యుటిఎఫ్ నేతలు కోరారు. సమస్యలపై డిఇఒకు వినతిపత్రం అందజేశారు. యుటిఎఫ్ నేతలు మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లోని ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులు వెంటనే చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఒ, ఏడీ పాల్గొన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు, ఎస్ రవి, జి ఉమామహేశ్వరి, ఎస్‌సి కొండారెడ్డి, ఎస్సీ కొండారెడ్డి, పి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆంధ్ర భాష అజరామరం

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

ఆంధ్ర భాష అందమైన, అజరామరమైన భాషని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు తెలిపారు. అంతర్జాతీయ మాతభాషా దినోత్సవం సందర్భంగా ముస్లిం రచయితల సంఘం ఆధ్వర్యంలో కోటవీధిలోని సంఘ కార్యాలయంలో బుధవారం మాతభాషా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తొలుత తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పొన్నూరు మాట్లాడుతూ భాష అంతరిస్తే జాతి అంతరించినట్లేనని, భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలుగువాడిపై ఉందన్నారు. ఈ సందర్భంగా ముస్లిం రచయితల సంఘం అధ్యక్షుడు షేక్ మహబూబ్ జాన్ రచించిన "మూగబోయిన వేణు గానం" రాధాకష్ణుల ప్రణయ కావ్యాన్ని పొన్నూరు శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముస్లిం రచయితల సంఘం అధ్యక్షుడు షేక్ మహబూబ్ జాన్ పాల్గొన్నారు.

ఓటర్ల సౌలభ్యం కోసం

# పోలింగ్ కేంద్రాల్లో మార్పులు: కలెక్టర్

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

రానున్న ఎన్నికలలో ఓటర్ల సౌలభ్యం కోసం పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులపై కసరత్తు చేస్తున్నామని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల పేర్లు, చిరునామాల మార్పులు, చేర్పులపై నమోదయ్యే దరఖాస్తులను తక్షణమే పరిష్కరిస్తున్నామని చెప్పారు. సమావేశంలో కలెక్టరేట్ ఏవో కృష్ణకాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.రవి, బి ఎస్ పి నాయకులు కోటేశ్వరరావు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఏ.బాలాజీరెడ్డి, సిపిఐ నాయకులు ఎన్ కోటేశ్వరరావు, వైసిపి నాయకులు మాల్యాద్రి, టిడిపి నాయకులు షేక్ మహమ్మద్ గౌస్‌బాషా పాల్గొన్నారు.




ధర్నా చేస్తున్న జర్నలిస్టులు

# పత్రికా కార్యాలయాలపై దాడులు దుర్మార్గం

**- జర్నలిస్టులపై దాడులను ఖండించండి**
**- కలెక్టరేట్ వద్ద జర్నలిస్టు సంఘాల ధర్నా**

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

రాష్ట్రంలోని పత్రికా కార్యాలయాలు, జర్నలిస్టులపై అధికార పార్టీ నేతలు దాడులకు పాల్పడటం దుర్మార్గమని జర్నలిస్టు సంఘాల నేతలు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఫొటో జర్నలిస్టు, కర్నూలు ఈనాడు కార్యాలయం వైసిపి నేతలు దాడులు చేయటాన్ని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(ఎపిడబ్ల్యుజెఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ కర్నూలు ఈనాడు కార్యాలయంపై పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అనుచరులు దాడి చేయటం దారుణమన్నారు. ఈనాడు కార్యాలయంపై దాడి చేసిన వైసిపి నాయకులను అరెస్టు చేసి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌వి బ్రహ్మం మాట్లాడుతూ అధికార పార్టీ నేతలు మీడియాపై దాడులు చేయటం సహేతుకం కాదన్నారు. ఎన్నికల సమయంలో అన్ని పార్టీలకు చెందిన వార్తలు రాస్తుంటారని, వాటిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వివరణ ఇవ్వాలి తప్ప దాడులకు పాల్పడటం సరికాదన్నారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిని ప్రభుత్వం గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే అన్ని జర్నలిస్టు సంఘాలను కలుపుకొని భవిష్యత్తులో పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు ఏ.సురేష్, మీడియా కెమెరామెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి.నాగేశ్వరరావు ప్రసంగించారు. అనంతర జేసీ ఆర్.గోపాలకృష్ణను కలిసి జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా కోశాధికారి ఎల్.రాజు, సీనియర్ జర్నలిస్ట్, టివి5 జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎన్.జనార్ధన్, మహాన్యూస్ స్టాఫర్ దిలీప్, ఈనాడు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.